# సూర్య

16వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

శుక్రవారం 23, సెప్టెంబర్ 2022 | పేజీలు - 8


## నర్సింహ్మారెడ్డిని పరామర్శించిన పటేల్



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ : ఆత్మకూర్(ఎస్) మండలం కందగట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది నర్సింహ్మారెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం టీపీసీసీ కార్యదర్శి పటేల్ రమేష్ రెడ్డి ఆసుపత్రికి చేరుకోని నర్సింహ్మారెడ్డిని పరామర్శించారు. అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## మన ఊరు మనబడి మన బస్తి కింద చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలి

### కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి





**నల్లగొండ జిల్లా బ్యూరో**

మన ఊరు మనబడిలో బాగంగా జిల్లాలో పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించేందుకు చేపట్టిన పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆయన మన ఊరు మనబడి మన బస్తిపాఠశాలలకు సంబందించి చేపట్టిన పనుల పురోగతిపై ఆర్‌అండ్‌బి, టీఎస్ఈడబ్ల్యు ఐడీసీ పీఆర్ ఈఈలు, ఎంఈఓలతో మండలాల వారిగా సమీక్షించి మాట్లాడారు. మన ఊరు మనబడి మన బస్తి కింద జిల్లాలో మొదటి విడతగా ఎంపిక చేసిన 517 పాఠశాలల్లో మంజూరు చేసిన పనులు వెంటనే గ్రౌండింగ్ చేయాలని మంజూరు కాకుంటే పనులు మంజూరు చేయాలని ఆదేశించారు. మండలాల వారిగా పాఠశాలల్లో పనుల ప్రగతిపై డీఈవో, సంబందిత శాఖ ఈఈలు, ఎంఈవోలు, ఏఈలు, కాంట్రాక్టర్లతో టాస్కుల వారిగా సమీక్షించి ప్రతి మండలానికి రెండు మోడల్ పాఠశాలల్లో పనులు పూర్తి చేసి దసరా నాటికి పెయింటింగ్ వేయుటకు సిద్దం చేయాలని ఆదేశించారు. టాయిలెట్, కిచెన్లు, ప్రహరీగోడ నిర్మాణం పనులు ఈజీఎస్ కింద మంజూరు చేసి పూర్తి చేయడంతో పాటు జిల్లాలో ఎంపికైన పాఠశాలల్లో వారంలో పనులు చేపట్టాలని నిర్లక్ష్యం చేస్తే సహించమని ఆయన హెచ్చరించారు. మంజూరైన వాటిని ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని, పాఠశాలలో చేపట్టిన వాటిని పూర్తయిన పనుల వారి బిల్లులు వెంటనే సమర్పించాలని నిధుల కొరతలేదన్నారు. పాఠశాలలు షిఫ్టింగ్ అవసరం ఉంటే డీఈవో సంబందిత ఈఈ తనికీ చేసి కారణం వివరిస్తు నివేదిక స్తానిక సంస్థల అదనపు కలెక్టర్‌కు పంపాలని సమీక్షించి నిర్ణయం తీసుకుని ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. అద్దె భవనాలు ఉన్న చోట ఎస్టిమేటు పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. మండలాల్లో పాఠశాలల వారిగా పనుల పురోగతిని ఆయన సమీక్షించి ఎఫ్‌టీవోలు జనరేట్ చేయాలని పాఠశాలల వారి కిచెన్‌షెడు, కాంపౌండ్‌వాలు, విద్యుత్ సౌకర్యం, సంపు, టాయిలెట్లు, అదనపు తరగతుల నిర్మాణం, పనుల ప్రగతి వివరాలు కలెక్టర్ తెలుసుకున్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, సీపీవో బాలశౌరి, డీఈవో బిక్షపతి, ఆర్‌అండ్‌బి ఈఈ నరేందర్‌రెడ్డి, పీఆర్‌ఈఈలు తిరుపతయ్య, మాదవి పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

### మహిళా ఉద్యోగులంతా పాల్గొనాలి

### ప్రతి శాఖల వారిగా ప్రత్యేక బతుకమ్మలతో పాల్గొనాలి

### బతుకమ్మ చీరల పంపినీలో నోడల్ అధికారులు పర్యవేక్షించాలి

### అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు





**నల్లగొండ జిల్లా బ్యూరో**

ఈ నెల 25 నుంచి ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమై అక్టోబరు 3న జరిగే సద్దుల బతుకమ్మ వరకు పండుగను ఘనంగా నిర్వహించేలా ఏర్పాటు ఉండాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయసమవేశ మందిరంలో బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించి అధికారులకు ఏర్పాట్లపై ఆయన దిశా నిర్దేశం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంప్రదయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంబమై సద్దుల బతుకమ్మ వరకు 9 రోజులు నిర్వహించనున్న బతుకమ్మ పండుగ ఏర్పాట్లు జిల్లాలో లోటు లేకుండా నిర్వహించాలన్నారు. ఈ నెల 25 నుంచి ప్రారంభం కానున్న బతుకమ్మ పండుగను జిల్లాలో ఎన్జీకాలేజి మైదానంలో 9 రోజులు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగులందరు పాల్గొనేలా చూడాలని తెలిపారు. ఈ వేడుకల్లో వారి శాఖలకు ప్రాదాన్యమిస్తు ప్రత్యేకంగా ప్రతి రోజు నిర్ణయించిన విధంగా ఆయా శాఖలు బతుకమ్మలో పాల్గొనాలని ఆదేశించారు. జిల్లాతో పాటు అన్ని గ్రామాలు, మండలాల్లో ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు వైభవంగా నిర్వహించాలన్నారు. నిమజ్జనం చేసే ప్రాంతాల్లో లైటింగ్, సానిటేషన్ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా చూడాలని ఆయన ఆదేశించారు. బతుకమ్మ చీరల పంపినీపై మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 4 లక్షల 90 వేల బతుకమ్మ చీరలను మండలాల నుంచి అన్ని పంచాయతీలకు చీరలను చేరవేసి మిగతా 2లో

## మోది, అమిత్‌షాల కుట్ర పలితమే మునుగోడు ఉప ఎన్నిక

### మంత్రి జగదీశ్‌రెడ్డి





సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ : మోడి, అమిత్‌షాల కుట్ర పలితమే మునుగోడు ఉప ఎన్నిక అని మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో టీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనం, వన బోజన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని గొప్ప పథకాలు కేసీఆర్ ప్రవేశ పెట్టారన్నారు. కేసీఆర్ లాంటి సీఎం దేశంలో ఎక్కడ ఉండడని ఆయన కొనియాడారు. కేసీఆర్‌కు ప్రధాని కావాలనే కోరిక లేదన్నారు. మునుగోడు ఇన్‌చార్జి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. పీర్ల ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు, మహిళలు బోనాలు, బతుకమ్మలతో సందడి చేసారు. తుంగతుర్తి ఎమ్మెల్యే కిషోర్ కర్రసాము చేసారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, ప్రభుత్వ విప్ గొంగిడి సునిత, ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, సైదిరెడ్డి, వేన్‌రెడ్డి రాజు, ఎంపీపీ గుత్తా ఉమాదేవి, వీరమల్ల భానుమతి, శికిలమెట్ల శ్రీహరి, జక్కిడి లింగారెడ్డి, బోల్ల శివశంకర్, కత్తుల లక్ష్మయ్య, చిలువేరు బిక్షం, దోనూరు జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



## రాష్ట్రంలో దేవాలయాలను, అర్చకులను పట్టించుకున్నదీ సీఎం కేసీఆరే : కంచర్ల



నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్: సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాతనే రాష్ట్రంలో దేవాలయాలను, అర్చకులను పట్టించుకుని వారికి ఉపాధి, ప్రయోజనం చేకూర్చారని ఆ ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర దర్మాదాయశాఖ మెంబర్‌గా నియమితులైన శ్రవన్‌కుమారాచార్యులను సన్మానించిన అనంతరం ఆయన మాట్లాడారు. దూప దీప నైవేద్యాలు, స్కీమ్‌ల తెలంగాన రాష్ట్రంలోని దేవాలయాల్లో అమలు చేసారని తెలిపారు. మిగతా 2లో

# విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన ఉండాలి

### ప్రిన్సిపాల్ వీరేశం



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని మాల్ వెంకటేష్‌నగర్‌లో ఉన్న రెయిన్బో స్కూల్లో 8వ తరగతి విద్యార్థి పోల హర్షిత, కీర్తి స్కూల్లో ఎక్స్పరిమెంట్స్ చేశారు. సైన్సు పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ వీరేశం, పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులు ఇలాంటి సైన్స్ ఆక్టివిటీస్ చేయడం వలన వారిలో సృజనాత్మక వెలుబడుతుందని ఆయన అన్నారు.

# శ్రవణ్‌కుమార్ అచార్యులకు సన్మానం

### పాల్గొన్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల



నల్లగొండటౌన్, మేజర్‌న్యూస్ః రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అర్చక సంక్షేమ బోర్డు మెంబర్‌గా నియమితులైనందుకు రేణుకా ఎల్లమ్మ దర్వేశిపురం ఆలయ అర్చకులు శ్రవణ్‌కుమార్ అచార్యులను నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ శ్రవణ్‌కుమార్‌ను ప్రభుత్వం నియమించడం వల్ల అర్చకుల స్తితిగతులు, ఇబ్బంది బోర్డుతో చర్చించి పరిష్కరించే అవకాశం ఆయనకు దక్కిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ బ్రహ్మణపరిషత్ ఏర్పాటు చేసి ఎంతోమంది పేద బ్రాహ్మణులకు ఉపాధి కల్పిస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ చొరవతో రాష్ట్రంలో 4 వేల దేవాలయాలకు అర్చకులకు ప్రయోజనం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షులు శ్రవణ్‌కుమార్, ఉపేంద్రశర్మ, వాసుదేవశర్మ, మోహన్‌శర్మ, రామలింగేశ్వర శర్మ పాల్గొన్నారు.

# గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు

### ఎంపీపీ కవితారెడ్డి





కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : గుడిబండ గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. ఎంపీపీ చింతా కవితారెడ్డి హాజరై మాట్లాడారు. వైస్ ఎంపీపీ మల్లెల రాణి, సర్పంచ్ అలివేలుమంగమ్మ, సీడీపీఓ విజయ చంద్రిక, సూపర్ వైజర్ శివకుమారి, ఫరీద్, అంగన్వాడీలు పాల్గొన్నారు.

# బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా బుడిగె మల్లేష్ యాదవ్



సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః జిల్లాలో బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పని చేస్తానని పార్టీ నూతన జిల్లా అధ్యక్షులు బుడిగె మల్లేష్ యాదవ్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రానున్న రోజుల్లో జిల్లాలో బీఎస్పీని అగ్రభాగంలో నిలిపేలా రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సారధ్యంలో పని చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ప్రవీణ్ కుమార్‌కు ఆయన ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి సాంబశివ గౌడ్, రాష్ట్ర ఈసీ మెంబర్ పిల్లుట్ల శ్రీనివాస్, జిల్లా బీఎస్పీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సూర్యాపేట నియోజకవర్గ ఇన్ చార్జ్ నకిరేకంటి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లికొండ వీరస్వామి, జిల్లా మహిళ కన్వీనర్ బత్తిని సరిత, నియోజకవర్గ కో కన్వీనర్ బత్తిని సరిత, స్టాలిన్ అంబేద్కర్, వెంకటేష్, మహేష్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులు లేని ఆసుపత్రి సీజ్



సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతులతో జిల్లాలో అనుమతులు లేని ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహించి సీజ్ చేసినట్లు జిల్లా వైద్యాధికారి కోటాచలం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోనని భవాని ఈఎన్‌టీ ఆసుపత్రిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి సంబంధించి సరైన పత్రాలు, అనుమతులు పూర్తి అయ్యి సంవత్సరం అయిన రెనివల్ చేయకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పది రోజుల పాటు ఆసుపత్రులు అనుమతులు, వైద్య సేవల నాణ్యత, సౌకర్యాలును పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ జిల్లా అసంక్రమమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా మాస్ మీడియా అధికారి అంజయ్య, జిల్లా మేనేజర్ భాస్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వాడివేడిగా సహకార సంఘం సమావేశం

మోత్కూర్, మేజర్‌న్యూస్ః మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని నాగార్జున రైతు సేవా సహకార సంఘం 53వ సర్వసభ్య సమవేశం స్థానిక ఆర్యవైశ్య భవన్‌లో గురువారం జరిగింది. సభ్యులు నివేదికలు అందజేయాలని, సంఘం వివరాలు తెలుపాలని పలువురు డిమాండ్ చేసారు. సమస్యల సంఘంగా మారిందన్నారు. రుణాలు, విత్తనాలు, ఎరువలు, జమ కర్చులు, లాబాలు, షాపింగ్ కాంప్లెక్సు, పెట్రోలు బంక్ తదితర అంశాలపై వాడివేడిగా చర్చ జరిగింది. రాష్ట్ర ఆయిల్ పెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ సహకారం సంఘం అందించే సేవలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వాటా ధనం లేకుండా సహకార సంఘం రుణం ఇవ్వదని తెలిపారు. బ్యాంకు వారు రుణాలు ఇవ్వకపోతే సొసైటికి సంబందం ఉండదన్నారు. పంచే స్తాయిలో లాబాలు లేవన్నారు. కన్జ్యూమర్ బంకులకు అందించే పెట్రోలు, డీజిల్ సప్లయ్ రేటు పెంచడంతో నష్టాలు వస్తున్నందున కొద్ది రోజుల వరకు బంకును మూసినట్లు తెలిపారు. 96 లక్షల 47,087 రూపాయలు సంఘంలో నిల్వ ఉన్నట్లు తెలిపారు. 93 లక్షలు పిక్సుడ్ డిపాజిట్ ఉందన్నారు. ఎల్టి లోన్లు సుమారు 44 లక్షలు రైతుల నుంచి రావాలని , మోత్కూరు సహకార సంఘం పారదర్శకంగా పని చేస్తుందన్నారు. సంఘాన్ని తప్పుదారి పట్టించవద్దన్నారు. సమావేశంలో సింగిల్ విండో ఉపాధ్యక్షులు పేలపూడి వెంకటేశ్వర్లు, సీసీ బ్యాంకు మేనేజర్ మహిపాల్‌రెడ్డి, సీఈవో వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

పంపినీ చేయాలని, పంపిణీలో ఇబ్బందులు లేకుండా నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో చర్చించి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్‌రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ అధికారి సుభద్ర, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో దేవాలయాలను, అర్చకులను పట్టించుకున్నదీ సీఎం కేసీఆరే

(మొదటిపేజీ తరువాయి)

బ్రాహ్మణులకు సంక్షేమ కార్యక్రమాలు అమలవుతున్నాయన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, టీఎన్‌జివో జిలాల అధ్యక్షులు శ్రవణకుమార్, ఉపేంద్రశర్మ, వాసుదేవశర్మ, మోహన్‌శర్మ, రామలింగేశ్వర శర్మ పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరెల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి

### మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : బతుకమ్మ చీరెల పంపిణీకి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మునిసిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మున్సిపల్ ఆఫీసులో సమీక్ష సమావేశం నిర్వహించారు. రేషన్ షాపుల వద్ద చీరెల పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు. కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల వసతి గృహాన్ని సందర్శించిన అధికారులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ః మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని గురువారం సివిల్ సప్లయ్ ఇన్స్‌పెక్టర్ హరిచంద్రరెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ బాలమణి సందర్శించారు. సందర్భంగా వారు హాస్టల్‌లో వంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్, డి.రాజాలు బాయి, సిబ్బంది ఉన్నారు.



# గ్రామాభివృద్ధికి దివిస్ సహకారం అభినందనీయం

## సర్పంచ్ ఆకుల సునీత



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : గ్రామాభివృద్ధికి దివిస్ పరిశ్రమ అందిస్తున్న ఆర్థిక సహకారం అభినందనీయమని ఎస్ లింగోటం, సర్పంచ్ ఆకుల సునీత శ్రీకాంత్ అన్నారు. చౌటుప్పల్ మండలంలోని ఎస్ లింగోటం, గ్రామంలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.5,72,000/- రూపాయల విలువ చేసే నోట్ బుక్స్,స్కూల్ బ్యాగ్, వాటర్ బాటిల్స్, షూస్, హార్లిక్స్ ప్యాకెట్లను దివిస్ పరిశ్రమ యాజమాన్యం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని దివిస్ పరిశ్రమ అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సామాగ్రిని పాఠశాలలకు అందిస్తూ, విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పం భద్రయ్య, గ్రామ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, దివిస్ పరిశ్రమ అధికారులు వల్లూరి వెంకట్ రాజు, సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటిన పాల్వాయి స్రవంతి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామానికి చెందిన బావండ్లపల్లి శంకరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాల్వాయి స్రవంతి గురువారం రూ.10 వేలు నేలపట్ల గ్రామశాఖ అధ్యక్షులు కోడెం రాములు చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విజయానికి బూత్ స్థాయిలో కార్యకర్తలు కృషి చేయాలి

## జోష్ణ శివారెడ్డి



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పునాదిరాలని బూత్ స్థాయిలో కార్యకర్తలకు కృషిచేసి మునుగోడులో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేయాలని కొంపెల్లి కౌన్సిలర్ తాళ్ల సింగారం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ జోష్ణ శివారెడ్డి అన్నారు. గురువారం చౌటుప్పల్ పురపాలక పరిధిలోని తలసింగారం గ్రామాన్ని డిసిసి కార్యదర్శి సుర్వి నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి బూత్ స్థాయిలో ఇన్చార్జులు పార్టీ కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ, సీనియర్ నాయకులు దొనకొండ నరసింహ, బొంగు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి లింగస్వామి, నాయకులు కిష్టయ్య, మల్లయ్య, మీనయ్య పాల్గొన్నారు.

# మహిళ పై అత్యాచారానికి యత్నించిన వ్యక్తి పై కేసు నమోదు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండ పరిధిలోని మాల్ వెంకటేశ్వర నగర్‌లో బుధవారం రాత్రి ఓ మహిళపై రాజస్థాన్ రాష్ట్రం చెందిన బిల్ రామ్ అనే వ్యక్తి ఇంట్లో ఎవరు లేని సమయంలో అత్యాచార యత్నం చేసినట్టు బాధితురాలు ఫిర్యాదు చేయడంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు చింతపల్లి ఎస్సై. రమేష్ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బిల్ రాంను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# హాస్టల్ భవనం పై నుండి పడి విద్యార్థికి తీవ్ర గాయాలు



దివ్యకిందపడిన హాస్టల్ భవనం

సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః హాస్టల్ భవనంపై నుండి అనుమాన స్పధంగా విద్యార్థికి పడి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం చోటు చేసుకుంది. విద్యార్థిని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మోతె మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శేఖర్ పులమ్మల దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె బుడిగె దివ్య జిల్లా కేంద్రంలోని భవిత ఇంటర్మీడియట్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. రాత్రి స్టడి అవర్స్ పూర్తి అయిన తరువాత విద్యార్థినిలు అందరు వారి గదుల్లోకి వెల్లి పడుకున్నారు. గురువారం తెల్లవారుజామున విద్యార్థిని లేచి చూసేసరికి దివ్యభవిత కిందపడి అపస్మారక స్థితిలో ఉన్నట్లు గమనించారు. విషయం తెలుసుకున్న పట్టణ సీఐ రాజశేఖర్ దివ్యను చికిత్స కోసం జనరల్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషయమించడంతో హైద్రాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదవశాత్తు దివ్యకిందపడిందా, లేదా ఎవరైన కిందకు నెట్టేశార అనే విషయాలు తెలియాలి ఉంది.

# వేములకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని దీక్ష

వలిగొండ, మేజర్‌న్యూస్ ః వేములకొండను మండల కేంద్రంగా ప్రకటించాలని చేపట్టిన దీక్ష గురువారం నాటికి 62వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద దీక్షలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ వేములకొండ గ్రామాన్ని మండలంగా ప్రకటిస్తే చుట్టు పక్కల గ్రామస్తులకు అందుబాటులో ఉంటుందన్నారు. వేములకొండకు ప్రభుత్వ స్తలాలు, రెవిన్యూ పరిధిలో భూమి ఉందని తెలిపారు. దీక్షలో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# గుడి మల్కాపురం పాఠశాలను సందర్శించిన కస్తూరి శ్రీచరణ్



సంస్థాన్‌నారాయణపురం, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని గుడి మల్కాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను కస్తూరి పౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సందర్శించి అక్కడ ఉన్న సమస్యలు పాఠశాల ప్రదానోపాధ్యాయురాలిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు బాత్‌రూమ్, తాగునీటి సమస్య, వంట గది పై కప్పులు సరిగ్గా లేకపోవడం ఆయన పరిశీలించి గుర్తించారు. ఈ పాఠశాలకు తాను సాయం చేసి సమస్యలు పరిష్కరిస్తానని కస్తూరి శ్రీచరణ్ హామీ ఇచ్చారు. దసరా తర్వాత పని ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీరమల్లకార్తిక్‌గౌడ్, అంతటి ధనరాజ్‌గౌడ్, ఏనుగు బుచ్చిరెడ్డి, ఉడుగు నాగరాజ్, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ, మేజర్‌న్యూస్ః మండలంలోని లింగరాజుపల్లికి చెందిన గోలనుకొండ శివ ఇటీవల నీటి కొలనులో పడి మృతి చెందగా అతని కుటుంబ సభ్యులకు డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సౌజన్యంతో అందజేసిన 10వేల రూపాయల ఆర్థిక సాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు గురువారం అందజేసారు. ఈ కార్యక్రమంలో బొడిగె నర్సింహ, బొడిగె సాయిలు, బొడిగె రాజు, గంగదరి భాషయ్య, గంగదారి కిష్టయ్య, పెదగోని రాజు, సౌట అరుణ్‌కుమార్, గొలనుకొండ గాలయ్య, స్వామి, అశోక్, బాలరాజు పాల్గొన్నారు.

# నీరు పేద విద్యార్ధులకు ఆర్దిక సహాయం అందించిన పోలిశెట్టి అనిల్ కుమార్

భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ 16వ వార్డుకు చెందిన గుర్రం వసంత,వెంకటేశ్ కుమార్తెలు నవదీపిక,హన్సిక చదువు నిమిత్తం 1వ వార్డు మాజీ టిఆర్ఎస్ కౌన్సిలర్ మరియు జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ తమ "పోలిశెట్టి ఫౌండేషన్"ద్వార రూ॥10వేలను అందించినారు. ఆదేవిదంగా వారి పై చదువులకు కూడ తన వంతుగా ఆర్దిక సహాయం అందిస్తానని తెల్పారు. ఈ సందర్బంగా పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల చదువులకు ఆర్దిక సహాయం అందించిన పోలిశెట్టి అనిల్‌కు కృత్ఞతలు తెల్పారు.



# విద్యారంగ అసమానతలను తొలగించాలి





సూర్యాపేట టౌన్, మేజర్‌న్యూస్ ః విద్యారంగంలో నెలకోన్న అసమానతలను తొలగించేలా విద్యార్థిలోకం ఉద్యమించాలని నిజాం కళాశాల అసోసియేట్ ప్రొపెసర్ ఆరుట్ల జానకిరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పబ్లీక్ క్లబ్‌లో పీడీఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలో హిందుత్వ పోకడలు తీవ్రరూపం దాల్చాయని వాటిని నిర్మూలించేందుకు విద్యార్థిలోకం ఉద్యమించాలన్నారు. జాతీయ విద్యావిధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకవస్తున్న పాలసీలు విద్యార్థులను తరగతి గదిలోనే హిందూ మతతత్వ వాదులుగా మార్చే కుట్ర జరుగుతుందన్నారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రాపెట్టుబడి దారులు కార్పొరేట్ విద్యాకంస్థలను బలోపేతం చేసేందుకు ఇక్కడి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలను మూసివేయించి గురుకుల విద్యాసంస్థలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం పని చేయాలన్నారు. కేజీ టూ పీజీ ఉచిత విద్యను పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముందుగా జిల్లా కేంద్రంలోని 60ఫీట్ల రోడ్డు నుండి కొత్తబస్టాండ్, శంకర్ విలాస్ మీదుగా పబ్లీక్ క్లబ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సదస్సులో ప్రముక రచయిత కస్తూరి ప్రతాప్, కుల నిర్మాణ వేదిక అధ్యక్షులు పావని నాగరాజు, వివిధ సంఘాల నాయకులు రాచూరి ప్రతాప్, రేపాక లింగయ్య, చెరుకుపల్లి లక్ష్మణ్, వెంకట్ యాదవ్, హరీష్, శ్యామ్, గణేష్, వీరబోయిన లింగయ్య యాదవ్, బారీ అశోక్, నిద్ర సంపత్ కుమార్, తగుళ్ళ జనార్ధన్, సందీప్, సందీప్, కోలా కర్ణాకర్, రాము, శ్రీను పాల్గొన్నారు.

# టిడిపి సర్వసభ్య సమావేశం



హుజూర్‌నగర్ టౌన్ మేజర్‌న్యూస్ః పట్టణ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె అలీ ఆధ్వర్యంలో గురువారం నాడు సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అలీ మాట్లాడుతూ టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాల్లోకి విస్తృతంగా తీసుకువెళ్ళాలని అట్లాగే పట్టణాల్లో కూడా కార్యకర్తలు నాయకులు విరివిగా తీసుకెళ్లాలని మరియు దళిత బంధు, గిరిజన బంధ ప్రకటించినట్టే వెనకబడిన వర్గాలైన బీసీలకు బీసీ బంధు మరియు మైనార్టీలకు మైనార్టీ బంధు ప్రకటించి ప్రభుత్వం తన చిత్తశుద్ది చాటుకోవాలని మరియు నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని పట్టణ తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా తెలుగు రైతు నాయకులు రామ జోగి, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా తెలుగు యువత కార్యదర్శి అంజయ్య గౌడ్, బీసీ సెల్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మండల స్థాయి నాయకులు అంజి, ఉపేందర్, రాధారెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు, రాములు, హుజూర్‌నగర్ పట్టణ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ శాంతి దినోత్సవం

## పాల్గొన్న ఆర్డీవో జగన్నాథరావు



నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ ః నల్లగొండలో బుధవారం రాత్రి ఘనంగా అంతర్జాతీయ శాంతి దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు సెప్టెంబరు 21న శాంతి దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. సెప్టెంబర్21, 1981 సంవత్సరం ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లి 24 గంటల అహింస, కాల్పుల విరమణ పాటించడం ద్వారా శాంతి ఆదర్శాలను బలోపేతం చేయడానికి దేశాలన్ని అంకితం కావాలని చెప్పిందన్నారు. నిజమైన శాంతి, వ్యక్తిగత సంపూర్ణత, నీతి రాజకీయం, న్యాయం, సమస్త సృష్టి ఒకటే అని సర్వమతాలు శాంతిని కోరుతున్నాయని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు డా. ఎ. ఖాన్ మౌలానా సయ్యద్ ఇహ సానుద్దీన్, డా. ఎ. ఎ. ఖాన్ ఆలిండియా మిల్లీ కౌన్సిల్, మౌలానాషా సయ్యద్ ఇహసానుద్దీన్, రషాదివో ఖాస్మి, ప్రిన్సిపాల్ దారుల్ ఉలూమ్, ఇంజనీర్ మహ్మద్ అబ్దుల్ అజీజ్, ఐబీసీ ఎం.డి. ఏచూరి భాస్కర్, ఖాజిముహ్మమద్ ఇక్రాముల్లా ఖాజి, నఫీసుద్దీన్, ఖారి మహ్మద్ నిజాముద్దీన్, ఇమామ్‌వో ఖతీబ్ మదీనా మసీద్, శ్రవణ్‌కుమార్, ముజీబుద్దీన్ తాహేర్, జాహెద్ హుస్సేన్, ఆర్.కె, వేదాంతం, అలెగ్జాండర్, నారబోయిన శివ యోగ అచార్య, క్యాతిడేవిడ్‌రాజు, ఫాస్టర్ ఫెలోషిప్ దర్శన్‌సింగ్ లోహియా, డిఐ రాజు, సయ్యద్ అన్వేరుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలో

# లేబర్ కార్యాలయం ముందు ధర్నా



గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః ఐఎఫ్‌టియూ సూర్యపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లేబర్ కార్యాలయం ముందు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ధర్నా నిర్వహించి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం, మిషన్ భగీరథ వర్కర్స్, మోడల్ హస్టల్ వర్కర్స్ యూనియన్, హమాలీ యూనియన్స్ నాయకత్వం పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు మధు, శ్రీను, నరసింహరావు, ఉదయగిరి, రామ నరసమ్మ, ఎల్లయ్య, బాబు జానీ, ప్రతాప్, వీరన్న, ఉప్పలయ్య, సైదులు, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన పిల్లి రామరాజు

కనగల్, మేజర్‌న్యూస్ ః మండలంలోని పగిడిమర్రి గ్రామానికి చెందిన బచ్చునబోయిన సాయిలు ఆనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని నల్లగొండ టీఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షుడు,8వ వార్డు కౌన్సిలర్ పిల్లి రామరాజు పరామర్శించారు. మృతుని కుటుంబానికి తన ప్రగాడ సానుభూతిని తెలిపారు. సాయిలు కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకుంటమన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్‌చైర్మన్ సింగం మల్లేష్, మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ తొరకొప్పుల లింగస్వామి వార్డు సభ్యులు సింగం సత్తయ్య, రమేష్, సీత నాగరాజు, రాములు,మహేష్ తదితరులు పాల్గోన్నారు.

# వెల్లంకిలో ఆర్ధిక సాయం అందజేత



రామన్నపేట, మేజర్‌న్యూస్ః మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి శంకరయ్య మృతి చెందారు. విషయం తెలుసుకుని గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి తండ్రి ఎడ్ల సుదర్శన్‌రెడ్డి శంకరయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళి అర్పించారు. అంత్యక్రియలకు వారి కుటుంబ సభ్యులకు గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి తరపున ఆయన తండ్రి అయిన ఎడ్ల సుదర్శన్‌రెడ్డి 5 వేల రూపాయల సాయం చేసారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల సురేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు నకిరెకంటి ఎల్లయ్య, జినుక శాంతి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రె రమేష్, గోదుమల సోమప్ప, పినికేశి గోపాల్‌రెడ్డి,పాశం సతీష్‌రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి, తలారి నరసింహ పాల్గొన్నారు.

# డిప్యుటేషన్ రద్దు చేయాలని విద్యామంత్రికి వినతి



వలిగొండ, మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని అరూర్ గ్రామంలో జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయుడి డిప్యుటేషన్ రద్దు చేయాలని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి సామాజిక కార్యకర్త పిసాటి అంజిరెడ్డి గురువారం వినతి పత్రం అందజేసారు. ఆయన మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయులకు డిప్యుటేషన్ ఉండటంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కరించాలని ఆయన మంత్రికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బండారు నరసింహారెడ్డి, ఆవుల స్వామి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ జినుకుల మల్లేష్, వీరేందర్ పాల్గొన్నారు.

# పెంటయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటు



గరిడేపల్లి మేజర్‌న్యూస్ః వెల్దండ గ్రామంలో సిపిఎం పార్టీ నాయకుడు జిలకర పెంటయ్య మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం వెల్దండ గ్రామంలో పెంటయ్య పార్ధివ దేహంపై సిపిఎం జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నాగార్జున రెడ్డి, శేఖర్‌రావు, మండల కార్యదర్శి యాకోబ్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు, నెంబర్ వెంకటేశ్వర్లు, నాగేష్, వెంకట్‌రెడ్డి, ముత్యాలు, మండల కమిటీ సభ్యులు సోమయ్య, అర్జున్, భిక్షం, రాజేష్ , సైదయ్య, మండల కార్యదర్శి హుస్సేన్, దుగ్గి బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

# మరో షిరిడి చింతపల్లి సాయి సన్నిధి

## ప్రతిరోజు వందలాది మందికి అన్న ప్రసాదం

## గోవులతో కిటకిటలాడుతున్న గోశాల

## సాయి నామస్మరణతో మారిపోతున్న సాయి సన్నిధి





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న సాయి సన్నిధి ప్రతిరోజు వందలాది మంది భక్తులు దర్శించుకుంటారని చైర్మన్ మంచికంటి ధనుం జయ్య గుప్తా అన్నారు. బాబాని వొంధాలది మంది భక్తులు దర్శించుకున్నారు. ప్రతి రోజు వేలాదిమందికి అన్నదానం నిర్వహిస్తున్నట్లు ఛైర్మెన్ తెలిపారు. పుల్లారెడ్డి, వెంకటయ్య, టి.శ్రీనివాసు ఉన్నారు.

# టిఆర్ఎస్ పాలన దేశానికి ఆదర్శం

## – నారెడ్డి అభినందన్ రెడ్డి

## – ఆరెగూడెం టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులుగా ఎన్నపల్లి రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దుర్గం రాజు ఎన్నిక





చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం ఆరెగూడెం గ్రామంలో టీఆర్ఎస్ యువజన విభాగం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు నారెడ్డి అభినందన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణలోని యువత కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అన్ని రంగాల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మునుగోడులో జరిగే ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి యువకులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆరెగూడెం టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులుగా ఎన్నపల్లి రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా దుర్గం రాజులను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు మునగాల ప్రభాకర్ రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్నపల్లి ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బృందావన్ కాల్వల పరిశీలన

మోత్కూర్, మేజర్‌న్యూస్ః మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బృందావన్ కాల్వను గురువారం చీఫ్ ఇంజనీర్ రమేష్‌బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఈ కాల్వతో వేయి ఎకరాలు సాగయ్యే అవకశం ఉందని, 3.4 కి.మీ. నుంచి 3.8 కి.మి. వరకు పట్టనం నుంచి రావడంతో పాటు తుమ్మల వాయుకుంటపై నుంచి వచ్చే వరదతో కెనాల్ పాడైనట్లు తెలిపారు. ఎమ్మెల్యే కిషోర్ ఆదేశాల మేరకు కాల్వను పరిశీలించి ఇరిగేషన్ స్ట్రక్చర్ పూర్తి స్తాయిలో అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదికలు పంపి కాల్వ పనులు పూర్తయ్యేలా చూడనున్నట్లు తెలిపారు. ఆయన ఇంజనీర్లు నాగేశ్వర్‌రావు, విజయ్‌కుమార్, సత్యనారాయణ, చంద్రశేఖర్, అమర్‌లు ఉన్నారు.

# నాటు సారా తయారీదారుల పై ఎక్సైజ్ శాఖ దాడులు





నూతనకల్ (మేజర్‌న్యూస్) : ప్రభుత్వ నిషేధిత పదార్ధమైన నాటుసారా తయారీదారుల పై ఎక్సైజ్ శాఖ మండల పరిధిలోని మాచనపల్లి, టీక్యా తండా గ్రామాలలో గురువారం దాడులు నిర్వహించగా టీక్యా తండాకు చెందిన భూక్యా సైదా, లావుడ్య అచ్చుమ్మ, లావుడ్య యుగంధర్‌లు, మాచనపల్లి గ్రామానికి చెందిన గుగులోత్ మల్సూర్, గుగులోత్ నీలమ్మ ఇండ్లలలో నిల్వ ఉన్న సుమారు పది లీటర్ల నాటు సారాను 50 లీటర్ల పానకము లభించనట్లు అధికారులు తెలిపారు. నిషేదిత పదార్థాలను తయారు చేస్తున్న ఈ ఐదుగురి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వీరికి అంతర్గతంగా సహకరించి బెల్లం పట్టికలను సరఫరా చేసిన వివరాలు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నాటుసారాను తయారు చేసిన విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ దాడులలో తుంగతుర్తి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయక్, జిల్లా ట్రాస్కఫోర్స్ అధికారి రమేష్, ఎస్సైలు మూర్తి, గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# పి.వి శ్యామ్ సుందర్‌రావు ఆద్వర్యంలో నేషనల్ హైవే చీఫ్ ఇంజనీర్‌ను కలసిన ఆర్‌ఆర్‌ఆర్ నిర్వాసితులు



భువనగిరి, మేజర్‌న్యూస్ ః ఆర్‌ఆర్‌ఆర్‌తో మరల తమ భూములు పోతున్నాయని, గతంలోనే తమ భూములను ప్రభుత్వం తీసుకున్నదని,ఈ ఆర్‌ఆర్‌ఆర్‌తో భూములను కోల్పోతున్నట్టు జిల్లా బిజెపి ఆ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావుకు జిల్లా కార్యదర్శి కొండం ఉపేందర్ ఆద్వర్యంలో కలసి వినతి పత్రం ఇవ్వగా,జిల్లా బిజెపి ఆద్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు ఆద్వర్యంలో రాష్ట్ర నాయకులు చిట్టెడి నర్సింహ రెడ్డి, కర్నాటి ధనంజయ్యతో కలసి భూ నిర్వాసితులు పసునూరి నాగభూషణం, గడ్డమీది మల్లేష్,ఆవుశెట్టి పాండు నేషనల్ హైవే చీఫ్ ఇంజనీరు ఐ.గణపతి రెడ్డిని కలసి వినతి ప్రతంను ఇచ్చారు.ఈ సందర్బంగా పివి మాటలాడుతు రింగ్ రోడ్డులో భాగంగా వ్యవసాయ ఆధారిత కుటుంబాలు జీవనోపాధిని కోల్పోయి,రోడ్డున పడే ప్రమాదం కలదని ఆవేదన వ్యక్తపరచినారు.ఆలైన్‌మెంట్ మార్చి భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు.

# యూనివర్సిటీ పేరు మార్చడం పట్ల ఖండన



కోదాడ, మేజర్‌న్యూస్ : ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం పట్ల టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వట్టికూటి సైదయ్య ఖండించారు. ఇలాంటి చర్యలు తగవని హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలని కోరారు.

# ఘనంగా శ్రీ గంగా భవాని తల్లి పండుగ



బీబీనగర్, మేజర్,న్యూస్ ః బీబీనగర్ పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువుపై ఉన్న శ్రీ గంగా భవాని తల్లి పండుగను ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘరంగా నిర్వహించారు.ఈ పండుగలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి పింగల్ రెడ్డి, ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దస్తగిరి,మండల కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,వార్డు సభ్యులు బెండె ప్రవీన్,సామలు వేణు,పొట్ట అంజి, టంటం రఘు,యువజన విభాగం మండల అధ్యక్షుడు ఎలుగల నరేందర్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పిట్టల శ్యామలశ్రీనివాస్,నాయకులు ఆంజనేయులు గౌడ్,పిట్టల శ్రీనివాస్,కాసుల సత్యనారాయణ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి గోళి సంతోష్ రెడ్డి, చెరువు సంఘం అధ్యక్షుడు కుశంగల గణేష్, పంజాల పెద్ద రామాంజనేయులు గౌడ్,బొర్రలింగా రెడ్డి,ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# పిల్లలకు సరైన పోషక ఆహారం అందించాలి

## 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్





సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్ ః చిన్న పిల్లలకు సరైన పోషక ఆహారం అందిం చాలని 15వ వార్డు కౌన్సిలర్ ఎలిమినేటి అభినయ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని బాలాజీ నగర్ విద్యార్థిబంధు పాఠశాల ఏరియా అంగన్ వాడీ కేంద్రంలో పోషన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోషణ లేపం లేని తెలంగాణగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల ద్వారా చిన్నారులకు పౌష్టికారం అందించి సంపూర్ణ ఆరోగ్యవంతులైన చిన్నారులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో సంపూర్ణ ఆరోగ్యవంతమైన తెలంగాణగా ఏర్పడిందన్నారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సారథ్యంలో జిల్లా కేంద్రం విద్య, వైద్యరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం ఆగస్టు 15న చిన్నారులకు నిర్వహించిన వేషాదరణ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతు దాత తాడూరి జ్యోతిశ్రీనివాస్‌తో కలిసి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నగిత, అన్నపూర్ణ, అంగన్‌వాడీ టీచర్ పందిరి జ్యోతి, వార్డు పెద్దలు జానయ్య, ఆయా భాగ్యలక్ష్మి, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## బొర్ర సుధాకర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కంచర్ల



నల్లగొండటౌన్, మేజర్‌న్యూస్ః వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మను బొర్ర సుధాకర్ ప్రమాదవశాత్తు వాహనంపై నుంచి పడి గాయపడికామేశ్వర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆయన్ను పరామర్శించారు. మెరుగైన చికిత్సకోసం హైదరాబాద్ వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఉమా మహేశ్వర్, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



బీబీనగర్, మేజర్‌న్యూస్ః ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మండల చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డితో పాటు రాష్ట్ర నాయకులు, పలువురు ముఖ్య నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల నాయకులు, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల పౌండేషన్ ఆర్థిక సాయం



ఆత్మకూర్‌ఎం, మేజర్‌న్యూస్ః ఇందిరానగర్ కాలనికి చెందిన మారబోయిన కుమార్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆలేరు కాంగ్రెస్‌ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య సహకారంతో ఆ కుటుంబానికి కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, జిల్లాల శేఖర్‌రెడ్డిల చేతుల మీదుగా 5 వేలు సాయం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దీగోజు నర్సింహచారి, నోముల వెంకటరెడ్డి, లావణ్య నర్సింగ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చెడే మహేందర్ జన్మదిన వేడుకలు

అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చెడే మహేందర్ జన్మదిన వేడుకలు గురువారం మండలకేంద్రంలోని మెర్సి ఇంటర్ నేషనల్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. అయన జన్మదిన వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి చామల కిరణ్‌కూమార్‌రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి ముఖ్యతిథిలుగా హజరయ్యారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జోజి, రమేస్, రవి, సోమిరెడ్డి, రమేష్, సందీప్‌రెడ్డి, జోహర్,పరుశురాములు, అంబేద్కర్, మహేష్, సోమన్న, రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు గేమ్స్ కిట్టు అందజేత

అడ్డగూడూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని కంచనపల్లి కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలకు మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ వ్యస్థపాక అధ్యక్షులు కురుమేటి నవీన్ గేమ్స్ కిట్టు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు ఉపేందర్, పాఠశాల ఎస్‌వో సరిత, కవిత, సరిత సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బీర్ల ఐలయ్యను సన్మానం

ఆత్మకూర్‌ఎం, మేజర్‌న్యూస్ః ఆలేరు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య పీసీసీ మెంబర్‌గా ఎంపికైనందుకు మండల ఓబీసీ అధ్యక్షులు ఐలయ్యను శాలువా కప్పి సన్మానించారు.

## వీఆర్‌ఏల సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం మద్ధతు



పెన్‌పహాడ్ (మేజర్‌న్యూస్) : వీఆర్‌ఏల సమ్మె 60 రోజుకు చేరిన సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు మాట్లాడుతూ సమ్మె చేస్తున్న వీఆర్‌ఏలకు వ్యవసాయ కార్మిక సంఘం తరుపున తన సంపూర్ణ మద్ధతు ఉంటుందని వీఆర్‌ఏలకు పే స్కేలు ఇస్తామని 2017లో సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రగతి భవన్ సాక్షిగా ప్రకటించారని, ఆ తర్వాత అసెంబ్లీలో కూడా రెండు సందర్భాలలో పే స్కేలు ఇస్తామని వాగ్దానం చేసి తీరా ఇప్పుడు వారిని సమ్మెబాట పట్టించారని, విరమించడండి ఆ తరువాత మాట్టాడుకుందామని కేటీర్ ప్రకటించడం విడ్డూరంగా ఉందని సమ్మె విరమించాక మాట్లాడుకోవటాని ఏముంటుందని ఆ మాట్లాడేది ఏదో ఇప్పుడే మాట్లాడి వీఆర్వోల న్యాయమైన కోరికలు అంగీకరించి వారిని తిరిగా విధుల్లోకి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షుడు జానీ పాషా, ఉపాధ్యక్షుడు మధుసూదన్, గౌరవాధ్యక్షులు వెంకటయ్య, కోశాధికారి నాగయ్య, ప్రభాకర్, నగేష్, యాదగిరి, జానయ్య, బిక్కన్, రాణి, పిచ్చమ్మ, ఎల్లమ్మ తదిరతుతు పాల్గొన్నారు.

## ఎర్రపహాడ్‌లో సీలింగ్ భూముల వివరాలను పరిశీలించిన ఆర్డీవో



నూతనకల్ (మేజర్‌న్యూస్) : మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో భూ సంస్కరణలకు ముందు కొనుగోలు చేసిన రైతుల భూ వివరాలను ఆర్డీఓ రాజేంద్ర కుమార్ గురువారం పరిశీలించారు. జెన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి వద్ద భూ సంస్కరణలకు ముందు కొనుగోలు చేసిన 33 మంది రైతులు భూ హక్కుల కోసం ధరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం, న్యాయస్థానం ఆదేశాల మేరకు సంబంధిత రైతుల కొనుగోలు, స్వాధీన అనుభవం కలిగిన వివరాలను అడిగా తెలుసుకుని పరిశీలించారు. 33 మంది రైతులకు సంబంధించిన సుమారు 150 ఎకరాల భూక్రయ స్వాధీన పత్రాలను పరిశీలించినట్లు వారు తెలిపారు. ఈ పరిశీలనలో మండల తహసిల్దార్ జమీర్ ఉద్దీన్, గ్రామ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యురాలు గాడుదుల రజిత, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



గుర్రంపోడు, మేజర్‌న్యూస్ః మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ గాలి సరిత రవికుమార్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రాములు, గజ్జెల చెన్నారెడ్డి, అన్నపురెడ్డి నాంపల్లి శ్రవణ్‌కుమార్, ఎం.డి.గౌస్, మధుసూదన్, శ్యాంకుమార్, నాగయ్య పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్స్‌లో మెనూ విడుదల చేయాలి



నల్లగొండటౌన్, మేజర్ న్యూస్ : నల్లగొండ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లలో మెను పాటించక పోవడం వల్ల నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందడం లేదని కుల వివక్ష వ్యతిరేకపోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేసారు. నకిరేకల్‌లో ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్లను ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. సంక్షేమ హాస్టల్లపై జిల్లా వ్యాప్తసర్వేలు చేస్తున్నామని కలెక్టరేట్ ముందు త్వరలో ధర్నా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వంటెపాక క్రిష్ణ, మాచర్ల శంకర్, నాగేష్ పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సాధనకై 23న కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలి

నల్లగొండటౌన్, మేజర్‌న్యూస్ : అర్హులైన పేదలకు డబులుబెడ్ రూమ్ ఇల్లు స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు ఈ నెల 23న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. గురువారం పద్మానగర్‌లో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక పిలుపు మేరకు జరిగే ధర్నా జయప్రదం చేయాలని కరపత్ర ఆవిష్కరణ, ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

## జాతీయ పురస్కారానికి ఉపాధ్యాయుడు సామినేని శ్రీనివాసరావు ఎంపిక

నడిగూడేం,మేజర్‌న్యూస్ :మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణిత ఉపాధ్యాయునిగా పని చేస్తున్న సామినేని శ్రీనివాసరావు జాతీయ అక్షర పురస్కారానికి ఎంపికైనట్లు అక్షర ఫౌండేషన్ ఛైర్మన్ యాసా రామ్‌కుమార్ రెడ్డి ,ఉపాధ్యక్షుడు ఉప్పు నాగయ్య,ప్రధాన కార్యదర్శి పాల్వాయి వెంకట్ లు ఒక ప్రకటనలొ తెలిపారు. శుక్రవారం సూర్యాపేట బాలాజీ కన్వేషన్ హాల్ లో జాతీయ పురస్కారం అవార్డు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. ఈ సంధర్భంగా నడిగూడేం మండల పిఆర్‌టీయు అధ్యక్షులు కొంపెల్లి గోఫి రెడ్డి,ప్రధాన కార్యదర్శి నాగేశ్వరావు,జడ్పీహెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు శోబన్ బాబు, ఉపాధ్యాయులు ఎస్.కే మిరాజోద్దీన్,సుబ్రహ్మణ్యం,డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు,బి శ్రీనివాసరావు,అహల్య దేవి,పర్వతాలు లలిత,సత్యనారాయణ,రిటైర్డు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం.డి ఖలీల్ అహ్మద్,కరివిరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బ్రహ్మనందం తదితరులు అభినందనలు తెలిపారు.

### చౌటుప్పల్ మున్సిపాలిటి బూత్ ఇంచార్జ్

## కో -అర్డినేటర్స్ సమావేశంలో పాల్గోన్న జిల్లా అద్యక్షులు కుంబం



భువనగిరి, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్‌లో జరిగిన చౌటుప్పల్ మున్సీపాలిటి బూత్ ఇంచార్జీ కో-అర్డినేటర్స్ పమావేశంలో ఏఐసీసీ సెక్రటరీలు రోహిత్ చౌదరి, భోసురాజు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డితో పాటు యాదాద్రిభువనగిరి జిల్లా కాంగ్రేస్ అద్యక్షులు కుంబం అనిల్ కుమార్ రెడ్డి పాల్గోన్నారు.

## వల్లపు రుక్కమ్మ జ్ఞాపకార్దం అన్నదానం

– రావుల రాజు




భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంనకు చెందిన వల్లపు రుక్కమ్మ జ్ఞాపకార్దం అన్నదాన కార్యక్రమమును రాయగిరిలోని సహృదయ ఆనాథ ఆశ్రమములో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రావుల రాజు మాటలాడుతు అన్నిదానల కన్న అన్నదానం ఎంతో గొప్పది అని అన్నారు. వల్లపు రుక్కమ్మ 6వ వర్దంతి సందర్బంగా వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమములో వల్లపు ఆశోక్,ఎండి ఖరీమ్, బొంతల నర్సింహ,జంగారెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## హలో...జర్నలిస్టు... చలో హైద్రాబాద్



భువనగిరి మేజర్‌న్యూస్ః తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆద్వర్యంలో జరిగే ఇండియన్ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్టు74వ జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆద్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా కోరారు. ఈ సందర్బంగా జిల్లా యూనియన్ కార్యలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యుల సమావేశంలో పాల్గోని మాటలాడుతు సమాజంలో జర్నలిస్టులు ఎదుర్కోంటున్న సమస్యలపై చర్చలు జరుగుతాయని తెల్పారు.

## సిద్దం ఇండస్ట్రీస్ కంపెనీ అనుమతులను రద్దు చేయాలి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలంలోని తుక్కాపూరం గ్రామంలో ఏర్పాటు కాబోతున్న సిద్దం కంపెనీ కాలుష్య సంబందీత కంపెనీ కావడంతో దానికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులను వేంటనే రద్దు చేయాలని,నిర్మాణపు పనులను వేంటనే ఆపివేయాలని కోరుతు రిలే నిరాహర దీక్షలను గ్రామస్దులు ప్రారంబించి నారు. దీక్షతో ప్రభుత్వం దిగిరాక పోతే ప్రత్యక్ష దాడులకు కూడ వెనుకాడబోము అని హెచ్చరించారు. ఇప్పటికే రోమా కంపెనీ,సిద్దం రిసోర్స్ కంపెనీల నుండి వచ్చే కాలుష్యంతో నీరు కలుషితం అవుతుందని తెల్పారు. ప్రజలకు చర్మ వ్యాధులతో, పశువులు చూడు కట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమములో జక్కుల ఉప్పలయ్య,గడసందుల నర్సింహ,ముంత శివ శంకర్,రత్నపురం శ్రీకాంత్, ఏడుమేకల మహేష్ యాదవ్,రాసాల శరత్,ఎంపిటిసి రాసాల మల్లేశ్,మాజీ ఎంపిటిసి నల్లమాస శారద సత్యనారాయణ,పుట్ట వీరేష్,రత్నపురం శ్రీనివాస్, ప్రవీణ్, కంఠం యాదేష్, రాసాల శేఖర్,సురేందర్,లింగస్వామి పాల్గోన్నారు.

## పిఈటి ఉపాధ్యాయుడి డిప్యూటేషన్‌ను వేంటనే రద్దు చేయాలి



భువనగిరి(వలిగొండ), మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని అరూర్ గ్రామములోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న పిఈటి ఉపాధ్యాయుడు గత రెండు సంవత్సరాలుగా డిప్యూటేషన్‌ను వేంటనే రద్దు చేయాలని కోరుతు హైద్రాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర విధ్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డిని గురువారం కలసి వినతి పత్రంను అందజేసారు. ఈ సందర్బంగా మంత్రి మాటలాడుతు వేంటనే చర్యలు తీసుకుంటామని మంత్రి వారికి హమీ ఇచ్చారు. మంత్రిని కలసిన వారిలో అంజిరెడ్డి,సామాజిక కార్యకర్త బండారు నరసింహరెడ్డి,బాల కార్మికుల జిల్లా కన్వీనర్ ఆవుల స్వామి,ఉమ్మడి నల్లగొండ జిల్లా గొర్ల పెంపకందారుల డైరెక్టర్ ఆరూర్ జెడ్ పి ఎచ్ ఎస్ చైర్మన్ జనుకల మల్లేశ్,వీరేందర్ పాల్గోన్నారు.

### లేబర్ కార్డుతో ఇన్సూరెన్స్ సదుపాయాన్ని

## ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : నేరేడుచర్ల మండల టీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో టీఆర్ఎస్ కెవి ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్‌కెవి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరు లేబర్ కార్డులను తీయించుకోవాలని ఇన్సూరెన్స్ సదుపాయం వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కార్మిక విభాగం అధ్యక్షులు కనకరాజు రాంబాబు, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు సైదులు, కార్మిక విభాగం నాయకులు రమేష్, మహేష్, శేఖర్, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, జ్యోతి బాబు, తదితరులు పాల్గొన్నారు.



## గర్భిణీలు సరైన ఫౌష్టికాహారం తీసుకోవాలి



గరిడేపల్లి మేజర్‌న్యూస్ : గర్భిణీలు, బాలింతలు సరైన ఫౌష్టికాహారం తీసుకో వాలని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. గురువారం పోషణ మాసోత్సవాల సందర్బంగా మండలం లోని గానుగబండ గ్రామంలో గురు వారం నాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పోషక విలువలు వున్న ఆహరం తీసుకుంటే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు వున్నా ఆహరాన్ని తీసుకోవాలన్నారు. ఈ సందర్బంగా గ్రామంలో ర్యాలీ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సత్యవతి, అనిత, గర్భిణీలు, బాలింతలు , పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమం



గరిడేపల్లి మేజర్‌న్యూస్ః మండల పరిధిలో ఉన్న పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమం మండల నోడల్ అధికారి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. పిల్లలు చదువుతున్న వారి యొక్క చదువు ఉపన్యాసం ప్రేయర్ ఇంగ్లీష్‌లో రాసి అక్షరాలు ఎఫ్ ఎల్ ఎన్ బేస్ లైన్ టెస్ట్ రికార్డులను పరిశీలించడం జరిగింది. వాటిని పరిశీలించి విధ్యార్ధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సైదానాయక్, జానయ్య, రామకృష్ణ, ఉపాధ్యాయులు రజిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవ కార్యక్రమం



హుజూర్‌నగర్ టౌన్ మేజర్‌న్యూస్ః పట్టణంలోని బైపాస్ రోడ్డునందు గల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హల్‌లో గురువారం నాడు పిఏసిఎస్ డైరెక్టర్ మీసాల శ్యామ్ సుందర్ రెడ్డి రెండవ కుమార్తె రోజా ప్రమోద్‌ల వివాహ వేడుకకు హుజూర్‌నగర్ టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాల అమర్నాధ్ రెడ్డి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్ గౌడ్, వార్డు కౌన్సిలర్ జక్కుల శంభయ్య, మాజీ కౌన్సిలర్ కిరణ్ కుమార్, శరత్ కుమార్, గురవయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి

- పేద ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం
- సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి
- టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : అభాగ్యులకు అండగా ఆర్థిక భరోసాగా సీఎం సహాయ నిధి అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామానికి చెందిన కోడిధూటి జంగయ్యకి సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.52,000 చెక్కులను బాధితునికి ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది. అని ఆయన గుర్తు చేశారు. సీఎం సహాయ నిధి పేద ప్రజలకు వెలుగులు నింపుతుంది అన్ని అన్నారు. ఆపదలో సీఎం సహాయ నీది ఆపద్భందువునిగ అదుకుంటుంది అని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం కేసీఆర్ దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎనో కుటుంబాలకు ఈఫండ్ ఆసరాగా నిలుస్తుంది. బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగపర్చుకొవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బాదేపల్లి పులిరాజ్, బోడ్డుపల్లి జయంత్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పరామర్శ





కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : తమ్మర గ్రామంలోని పలు కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి పరామర్శించారు. దివంగత నారపరాజు నారాయణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మందరపు రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణంలో దివంగత మధిర కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# భావి తరాల భవిష్యత్‌కు ఉపాధ్యాయులే మూలం

## ముత్యాల సుజాత రవి, నీర్నెంల గ్రామ సర్పంచ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ ః భావి తరాలకు ఉపాధ్యాయులే మూలమని, మండలంలోని నీర్నెంల గ్రామ సర్పంచ్ ముత్యాల సుజాత రవి అన్నారు. 2022వ సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన స్వరూప రాణికి గురువారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ చదువుతో పాటు సంస్కారాన్ని నేర్పుతు రేపటి పౌరులుగా విద్యార్థులను ఉపాద్యాయులుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జయశ్రీ ఉపేందర్, పాఠశాల హెచ్‌ఎం బుచ్చిరెడ్డి, ఉపాధ్యాయులు రవి కిరణ్, సత్తయ్య, భవాని, కృపారాణి పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ నాయకులు నా పై కక్ష సాధింపుతో అవిశ్వాస తీర్మానం పెట్టారు

## - బుట్టి శ్రీనివాస్



బుట్టి శ్రీనివాస్
నేలపట్ల ఉప సర్పంచ్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామ సర్పంచ్ చౌట వేణు గ్రామపంచాయతీ నిధులను వాడుకోవడమే కాకుండా తన పదవిని పరువును కాపాడుట కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరి వార్డు మెంబర్లకు ప్రలోభాలకు గురిచేసి టిఆర్ఎస్ నుండి భాజపాలో చేరినందుకు కక్ష సాధింపుగా ఉప సర్పంచ్‌గా ఉన్న నాపై గురువారం అవిశ్వాస తీర్మానం పెట్టారని నేలపట్ల గ్రామ ఉపసర్పంచ్ బుట్టి శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా ఆరోపిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పత్రిక ప్రకటన ద్వారా నేలపట్ల ఉపసర్పంచ్ బుట్టి శ్రీనివాస్ తన ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామ సర్పంచ్ చౌట వేణు గ్రామపంచాయతీ నిధులు వాడుకోవడంతో పాటు అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్నారని రెండు నెలల క్రితం టిఆర్ఎస్ గ్రామ శాఖ తరపున జిల్లా కలెక్టర్‌కు, డిపిఓకు వినతి పత్రం అందించడంతో వెంటనే స్పందించిన డిపిఓ గ్రామాన్ని సందర్శించి గ్రామపంచాయతీ రిజిస్టర్‌లను సీజ్ చేశారని తద్వారా తన పరువును పదవిని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి అధికార టీఆర్ఎస్ పార్టీలో సర్పంచ్ చౌట వేణు చేరారన్నారు. వార్డు మెంబర్లను ప్రలోభాలకు గురిచేసి నాపై అవిశ్వాస తీర్మానం పెట్టారని ఆరోపించారు. ముఖ్యంగా నేను బిజెపిలో చేరడంతో నాపై కక్ష సాధింపు ధోరణి చేస్తున్నారని ఆరోపించారు. మునుగోడు బై ఎలక్షన్ కారణం వల్ల అధికార పార్టీ ప్రజా ప్రతినిధులను అంగట్లో సరుకులుగా కొంటూ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే మునుగోడు ఎన్నికల్లో అధికార టీఆర్ఎస్ పార్టీకి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

# పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి

మోత్కూర్, మేజర్‌న్యూస్ః తల్లిదండ్రులు, పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎన్‌డి ప్రోగ్రాం ఆఫీసర్ డా. వినోద్, డా. సుమన్ కళ్యాణ్, వైద్యాధికారి చైతన్యకుమార్, హెచ్ఈవో సాయిరెడ్డి, మల్లికార్జున్ పాల్గొన్నారు.

## నేడు టీఆర్ఎస్ ఆద్వర్యంలో

# ఆత్మీయ సమ్మేళనం, వనబోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు

## హాజరు కానున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

## సభా స్థలిని పరిశీలించిన నల్లగొండ ఎమ్మెల్యే



మునుగోడు, మేజర్‌న్యూస్ ః శుక్రవారం మండల కేంద్రంలో టీఆర్ఎస్ ఆద్వర్యంలో టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా సమ్మేళనం జరిగే ప్రాంతాన్ని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పరిశీలించి మాట్లాడారు. నేడు ఉదయం జరిగే టీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం, బోజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు మంత్రి జగదీశ్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. టీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు వారి కుటుంబ సబ్యులతో ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ నరసింహారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, బండ పురుషోత్తంరెడ్డి, రఫిక్, కమ్మంపాటి సైదులు, బొల్లురి నరసింహ, బొల్గురి మారయ్య, చండూరు సీఐ అశోక్‌రెడ్డి, మునుగోడు ఎస్ఐ దేవిరెడ్డి సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

# మంత్రి హరీష్‌రావు అభినందనలు

## ఉత్తమ ర్యాంక్ సాధించిన అర్వపల్లి అరవింద్





కోదాడ, మేజర్‌న్యూస్ : పట్టణానికి చెందిన అర్వపల్లి అరవింద్‌ను మంత్రి హరీష్ రావు హైదరాబాద్‌లో అభినందించారు. సూపర్ స్పెషాలిటీ ఎంట్రన్స్ ఎగ్జామ్‌లో అరవింద్ జాతీయ స్థాయిలో 56, రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించడం పట్ల మంత్రి హరీష్‌రావు హర్షం వ్యక్తం చేశారు. అరవింద్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శంకర్‌రావు, జయశ్రీ, సౌమ్య, నిఖిల్, అత్తెల్లి శ్రీనివాస్, రాజమౌళి పాల్గొన్నారు. అరవింద్‌కు బీజేపీ పట్టణ అధ్యక్షుడు జగన్మోహన్‌రావు అభినందనలు తెలిపారు.

# మద్యం అధిక ధరలకు విక్రయించద్దు

త్రిపురారం, మేజర్‌న్యూస్ః యూరియా కాంప్లెక్సు ఎరువులను డీలర్లు రైతులకు అధిక ధరలకు విక్రయించవద్దని మండల వ్యవసాయాధికారి సరిత అన్నారు. మండల కేంద్రంలో గురువారం పర్టిలైజర్ దుకాణదారులు, డీలర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూరియా, కాంప్లెక్సు ఎరువులను ఎవరైనా డీలర్లు రైతులకు ఎంఆర్‌పీ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో నాగరాజు, పర్టిలైజర్ దుకాణదారుల డీలర్లుపాల్గొన్నారు.